ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.04.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. టీజీఆర్టీసీ జేఏసీ నేతలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో కార్మిక సంఘాలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించాయి.

2. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు.

3. యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.

4. సవరించిన భూముల మార్కెట్ విలువలను వచ్చే నెల నుంచి అమలు చేసేందుకు తగిన ప్రక్రియ చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది.

**RTC**

టీజీఆర్టీసీ జేఏసీ నేతలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో కార్మిక సంఘాలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించాయి. సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రుల కమిటీ జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 11 శాతం పీఆర్సీ అమలుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 32 డిమాండ్లపై సానుకూల స్పందన రావడంతో, శుక్రవారం

అర్ధరాత్రి నుంచే సిబ్బంది విధుల్లో చేరారు. తమ సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు జేఏసీ నేతలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. విలీన ప్రక్రియపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

బైట్ – భట్టి విక్రమార్క

HYD

**కవిత కొత్తపార్టీ**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్ వేదికగా కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. పసుపు, ఆకుపచ్చ, నీలిరంగులతో పార్టీ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత.. ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తాను ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేకంగా కృషి చేస్తానని కవిత ప్రకటించారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. మరో రెండేళ్ల తర్వాత 'మీ అమ్మ ప్రభుత్వం' కచ్చితంగా అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు.

బైట్ - కవిత

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు యువకులు మహిళలు ఈ పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి తరలివచ్చారు.

PTC, MEDCHAL

**గవర్నర్**

యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం ద్వారా వికసిత్ భారత్ సాధ్యమని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ లో ఎంపీ డి.కే. అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్–2026" బహుమతి ప్రదాన కార్యక్రమానికి గవర్నర్

ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ...

Byte: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

PTC, MBNR

**ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం**

సవరించిన భూముల మార్కెట్ విలువలను వచ్చే నెల నుంచి అమలు చేసేందుకు తగిన ప్రక్రియ చేపట్టాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను 'ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం' ఆదేశించింది. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ల మధ్య ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులు ఇచ్చిన సూచనలను స్వాగతిస్తున్నామని, వీటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ ఫర్మేషన్ (హిల్ట్) విధానాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు. సచివాలయంలో నిన్న భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఉపసంఘం సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డెస్క్

**బదిలీలు**

పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జీవో నంబర్ 535 జారీ చేశారు. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సీవీ ఆనంద్ స్థానంలో డీజీపీ స్థాయి అధికారిణి శిఖా గోయల్‌ను నియమించారు. శిఖాగోయల్ కు సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీల అదనపు బాధ్యతలు అప్పగించారు. దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్ విభాగం డీజీగా నియమించారు. అవినాష్ మహంతిని డ్రగ్స్ కంట్రోల్ విభాగం డీజీగా నియమించారు. షానవాజ్ ఖాసింను మల్టీజోన్ 2 ఐజీపీగా బదిలీ చేశారు.

అవినాష్ మహంతికి ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏసీబీలో డైరెక్టర్‌గా పని చేస్తున్న తరుణ్ జోషిని ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా నియమించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) చీఫ్‌గా ఉన్న బి. సుమతిని మల్కాజిగిరి కమిషనర్‌గా నియమించారు. ఇంటెలిజెన్స్ ఐజీగా ఉన్న కార్తికేయను ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు.

డెస్క్

**కేంద్రం లేఖ**

సబ్సిడీ ఎరువుల పంపిణీ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సమర్ధంగా జరిగేలా ఎరువుల దుకాణాలపై నిరంతరం నిఘా పెట్టాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ తెలంగాణ సహా అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శులకు లేఖ రాసింది. ఎరువులు దారి మళ్లకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా, అధిక ధరలకు విక్రయించకుండా.. పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్రాల్లోని జిల్లా వ్యవసాయాధికారులు పాటించాల్సిన మార్గదర్శకాలను నిర్దేశించింది. వీటిని వెంటనే అమలు చేయాలని ఆ శాఖ సంయుక్త కార్యదర్శి అనురాగ్ రోహత్గీ లేఖలో సూచించారు.

డెస్క్

**జనగణన**

తెలంగాణలో 'జనాభా గణన 2027'కు సంబంధించి సెన్సస్ డైరెక్టర్ భారతి హోలికేరి వివరాలను వెల్లడించారు. ఈసారి గణన ప్రక్రియను పూర్తిస్థాయి డిజిటల్ పద్ధతిలో, HLO యాప్ ద్వారా చేస్తున్నట్లు, ప్రజల సౌకర్యార్థం ఈ నెల 26 నుండి మే 10 వరకు స్వయం గణన చేసుకునే అవకాశాన్ని కల్పించామని అన్నారు. ప్రజలు ఎన్యూమరేటర్ల కోసం వేచి చూడకుండా సెన్సస్ పోర్టల్‌లో తమ వివరాలను నేరుగా నమోదు చేసుకోవచ్చు అని వివరించారు.. ఈ ప్రక్రియపై సందేహాల కోసం 1855 హెల్ప్ లైన్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

**పిటిసి, హైదరాబాద్**

**పొన్నం**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్  ఈరోజు బీసీ స్టడీ సర్కిల్ థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆలోచన మేరకు, రాజీవ్ అభయహస్తం పథకం ద్వారా సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సహకారంతో పాటు నాణ్యమైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో, వచ్చేనెల 24వ తేదీన జరగనున్న సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను మరింత ఉత్సాహపరిచేందుకు ఈ మోటివేషనల్ థీమ్ సాంగ్‌ను రూపొందించారు.

డెస్క్

**సమీక్ష**

మున్సిపాలిటీలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాల ఖాళీల వివరాలు వెంటనే సమర్పించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్రంలోని అన్ని పురపాలక కమిషనర్లను ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నిర్వహణపై నిన్న ఆయన సమీక్ష నిర్వహించారు. బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని,ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి పనులను ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని వెంకటయ్య పేర్కొన్నారు.

డెస్క్

**జనగణన**

జనగణనను జిల్లాలో రెండు దఫాలుగా నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కోరారు. తొలివిడతగా  మే 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ నిర్వహిస్తామని, సాధారణ  జనాభా లెక్కింపును 2027 ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.  ఈసారి డిజిటల్ విధానాల్లో ఆధునిక సాంకేతికను

ఉపయోగించి ఈ జనగణన నిర్వహిస్తుండగా.. నిర్దేశిత రిపోర్టర్ ద్వారా స్వీయ జనగణన సౌకర్యం ఉంటుందని, ప్రతి కుటుంబం కచ్చితంగా వివరాలు ఇవ్వాలని కోరారు.

PTC, NLG

**వ్యవసాయం**

వేసవిలో భూసారాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత సూచించారు. ఆమె ఆకాశవాణి తో మాట్లాడుతూ...

బైట్ : సరిత, వ్యవసాయ అధికారిని

PTC, MBBD

**మలేరియా**

ప్రజలు తమ ఇండ్లలో, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం ద్వారా మలేరియా వ్యాధిని నివారించవచ్చునని వనపర్తి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీ కృష్ణా అన్నారు. అంతర్జాతీయ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్ : డాక్టర్ వంశీ కృష్ణా, మలేరియా నోడల్ అధికారి డాక్టర్

PTC, WNP

**మలేరియా సిరిసిల్ల**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత మాట్లాడుతూ...

సౌండ్ బైట్ ... డాక్టర్ రజిత

PTC, RS

**మలేరియా రహిత సమాజం**

ఆసిఫాబాద్ జిల్లాను మలేరియా రహితంగా చేయడమే తమ లక్ష్యమని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి వివేకానంద చౌక్ వరకు తీసిన ర్యాలిలో సూపరింటెండెంట్ ప్రవీణ్ తో కలిసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లలో గత సంవత్యరం మొత్తం 162 మలేరియ కేసులను గుర్తించామని, ప్రస్తుతం నేటి వరకు 7 కేసులను గుర్తించామన్నారు.

PTC, ASF

**ప్రపంచ మలేరియా దినోత్సవం**

ఈరోజు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న దీనిని జరుపుకుంటారు. మలేరియా నివారణ, నియంత్రణ, నిర్మూలనపై అవగాహన పెంచడానికి ఈ రోజును కేటాయించారు. 2007లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. "డ్రివెన్ టు ఎండ్ మలేరియా: నౌ వి కెన్. నౌ వి మస్ట్." అనేది ఈ యేడాది ఇతివృత్తంగా ఉంది. మలేరియా నుండి రక్షణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏబీసీడీ అనే సూత్రాలపై ప్రచారం చేస్తోంది.

జీఎస్